॥ శ్రీమాణిక్యప్రభుర్విజయతే॥

# శ్రీదత్తజయంతి మహోత్సవం 2023



శ్రీ మాణిక్‌ప్రభు సంస్థానం,
మాణిక్‌నగర్ - 585353

॥ श्री गुरु अवधूत ॥

శ్రీ జ్ఞానరాజ్ మాణికప్రభు

एक सद्विप्रा बहुधा वदन्ति

శోభననామ సంవత్సరం 1945
శ్రీ మాణిక్ శకం 206

శ్రీభక్తకార్యకల్పద్రుమ గురుసార్వభౌమ శ్రీమద్రాజాధిరాజ యోగి మహారాజ త్రిభువనానంద అద్వైత అభేద నిరంజన నిర్గుణ నిరాలంబ పరిపూర్ణ సదోదిత సకలమత స్థాపిత శ్రీసద్గురు మాణిక్‌ప్రభు మహారాజ్ కీ జయ్!

శ్రీ ప్రభుభక్తి అత్యంత దుర్లభమైనది, ఎందుకంటే ప్రభువుపై ప్రేమ కలగడానికి కూడా ప్రభు అనుగ్రహం అవశ్యం.. అందువల్ల శ్రీమన్మార్తాండ మాణిక్‌ప్రభు మహారాజు గారు తమ ఒక రచనలో ఇలా అంటారు – **అరె సత్య హే సత్య సత్య త్రివాచా ! వినా భక్తి హే శ్రీ ప్రభూ లాభ కైంచా ! మ్హణో నీ ప్రభుపాదపద్మా నమావే! కృపా కేలియా తత్పదీ లీన వ్హావే!** (భక్తి లేకుండా ప్రభువు కృపను పొందడం అసాధ్యమన్న విషయం త్రికాల సత్యం. అందువల్ల మనం ప్రభు పాదాలకు నమస్కరించవలెను మరియు ఒకవేళ వారు అనుగ్రహిస్తే వారి చరణాలకు అర్పితమైపోవాలి.)అనుగ్రహించడం అనుగ్రహించకపోవడం అనేది వారి అధీనములోనే ఉన్న విషయం. అందువల్ల అవధూతగీత గ్రంథం కూడా "**ఈశ్వరానుగ్రహాదేవ పుంసామద్వైతవాసన!**" (ఈశ్వరానుగ్రహంతోనే మనుష్యులలో అద్వైతంపై ఆసక్తి జనిస్తుంది.) ఈ వాక్యంతోనే మొదలవుతుంది. శ్రీమద్భాగవతంలో కూడా శ్రీ శుకముని ఇలా అన్నారు "**ముక్తిం దదాతి కర్హించిత్స్మ న భక్తియోగం**" భగవంతుడు ముక్తిని సులభంగా ప్రసాదిస్తాడు కానీ అందరికి తమ భక్తుడుగా చేసుకొనే అవకాశం మాత్రం సులభంగా ఇవ్వడు. ఈ భావాన్నే శ్రీజీ గారు "**నకో ఉదాస స్థితి తీ ముక్తి ! హీ మాయా అవ్హా ప్రియ భక్తీ !!** (మాకు ఉదాసీనమైన ఈ ముక్తి కంటే, మీ ప్రేమతో కూడిన భక్తియే ప్రియమైనది.) అని చెపుతూ భక్తి యొక్క శ్రేష్ఠత్వాన్ని పొగుడుతూ దానిని పొందటం ఎంత కష్టమో తెలియజెప్పారు. భక్తులమైన మనపై ఉన్న అపారమైన అహేతుక కృప కారణంగానే ప్రభువులు తమ శ్రీ చరణాల సేవ చేసుకొనే అవకాశాన్ని మనకు ప్రసాదించి ఎల్లప్పుడూ ఆనందింపజేస్తూ ఉంటారు . అందువల్ల శ్రీజీ అంటారు "**దేవుని పదసేవా నిజసదనీ ఆనందే నాందవిసీ!!**" (తమ శ్రీచరణాల సేవ చేసుకునే అవకాశం ఇచ్చి తమరు మమ్మల్ని ఎల్లప్పుడూ ఆనందింప జేస్తారు).

శ్రీ ప్రభుసేవ తన మన ధన పూర్వకంగా అనన్యభావంతో చేస్తూ మరియు ఆ సేవ ద్వారా వారి కృప లభించినప్పుడే ముక్తి కంటే చాలా దుర్లభమైన భక్తి యోగం సిద్ధిస్తుంది. ఆ సేవ కొరకు, కృపాప్రాప్తి మరియు తద్వారా భక్తియోగం సిద్ధించడానికి శ్రీప్రభు జయంతి మహోత్సవం కంటే ఉపయుక్తమైన శుభముహూర్తం మరొకటి ఉండనేరదు. అందువల్ల అత్యంత ఆనందంతో తెలియజేయునది ఏమిటంటే **శ్రీ ప్రభు యొక్క మహామంగళప్రదమైన 206వ శ్రీ జయంత్యుత్సవం మార్గశీర్ష శుక్ల ఏకాదశి, శనివారం 23 డిసెంబర్ 2023 నుండి మార్గశీర్ష కృష్ణ ప్రతిపద బుధవారం 27 డిసెంబర్ 2023 వరకు** వైభవోపేతంగా జరుగనున్నది. అందువల్ల ఈ మంగళప్రదమైన మహోత్సవం సందర్భంగా మీరందరూ సకుటుంబ సపరివార స్వాశ్రితజనసమేతంగా విచ్చేసి శ్రీదర్శనం, తీర్థప్రసాద సేవనం మరియు భజనాది కార్యక్రమాలతో మమ్మానందింపజేయగలరు.

# శ్రీ దత్తజయంతి మహోత్సవము 2023 – కార్యక్రమాలు

## గురువారం 21-12-2023



**తీర్థస్నానము మరియు యోగదండముల పూజ**

| | | |
|---|---|---|
| మధ్యాహ్నం | 02:00 | తీర్థస్నానము |
| మధ్యాహ్నం | 03:00 | యోగదండముల పూజ |
| రాత్రి | 08:30 | మహాప్రసాదం |

## శుక్రవారం 22-12-2023



**సకల దేవతా నిమంత్రణం**

| | | |
|---|---|---|
| ఉదయం | 10:00 | గణపతిపూజ, చండీపాఠం |
| మధ్యాహ్నం | 02:00 | సకలదేవతా నిమంత్రణము |
| రాత్రి | 08:30 | మహాప్రసాదం |

## శనివారం 23-12-2023



**158వ శ్రీ ప్రభు పుణ్యతిథి**

| | | |
|---|---|---|
| ఉదయం | 06:49 | సుప్రభాత సేవ |
| ఉదయం | 07:30 | మహారుద్రాభిషేకం, జపం |
| ఉదయం | 10:30 | రాజోపచార మహాపూజ |
| మధ్యాహ్నం | 03:00 | ఆరాధన |
| సాయంత్రం | 07:00 | ప్రదోషపూజ |
| రాత్రి | 08:30 | మహాప్రసాదం |



## ఆదివారం 24-12-2023



**శ్రీ ప్రభు ద్వాదశి**

| | | |
|---|---|---|
| ఉదయం | 10:00 | సంగమ స్నానం |
| ఉదయం | 11:00 | మహారుద్రాభిషేకం, జపం |
| మధ్యాహ్నం | 02:00 | రాజోపచార మహాపూజ |
| సాయంత్రం | 07:00 | ప్రదోషపూజ |
| రాత్రి | 08:30 | మహాప్రసాదం |

## సోమవారం 25-12-2023



**దక్షిణా దర్బార్/శ్రీ గురుపూజ**

| | | |
|---|---|---|
| ఉదయం | 09:00 | మహారుద్రాభిషేకం, జపం |
| మధ్యాహ్నం | 01:30 | దక్షిణా దర్బార్ మరియు గురుపూజ |
| సాయంత్రం | 07:00 | ప్రదోషపూజ |
| రాత్రి | 08:30 | మహాప్రసాదం |



## మంగళవారం 26-12-2023

**206వ శ్రీ ప్రభు జయంతి**

| | | |
|---|---|---|
| ఉదయం | 09:00 | మహారుద్రాభిషేకం, జపం |
| మధ్యాహ్నం | 01:00 | శ్రీజీగారి దర్శనం, పాద్యపూజ |
| సాయంత్రం | 07:00 | రాజోపచార మహాపూజ |
| రాత్రి | 09:00 | మహాప్రసాదం |



## బుధవారం 27-12-2023



**శ్రీ ప్రభు దర్బార్**

| | | |
|---|---|---|
| రాత్రి | 11:30 | ప్రభు దర్బార్ |
| రాత్రి | 12:00 | ప్రభు జన్మోత్సవం |
| రాత్రి | 12:30 | సంగీత సభ |

అనివార్య పరిస్థితులలో పై కార్యక్రమాలలో మార్పు జరగవచ్చు.

# datta loka

## The Garden of Divinity at Maniknagar



Visitors to Maniknagar will now be greeted by 'Datta Loka', a thoughtfully designed garden inside the boundaries of Prabhu Mandir that will enhance the exquisite beauty of the location. Tiled walkways, immaculate lawns, gazebos made of Jaipur-Karauli pink stone, and a magnificently crafted 18-foot-tall idol of Bhagwan Shri Dattatreya overlooking the area, along with His varied manifestations, will not only set the right mood for a temple visit, but will also completely transport the pilgrims to another world of Divine Grace.

